క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు గుడిబడి విద్యార్థులు



కాశిబుగ్గ: కరీంగనర్‌లో శుక్రవారం జరగనున్న రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ జూడో పోటీలకు కాశిబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గుడిబడి)కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం వెంకటేశ్వరావు తెలిపారు. నగరంలోని కెమిస్ట్రీ భవన్‌లో గురువారం జరిగిన జిల్లాస్థాయి జూడో పోటీల్లో జింజునూరి విలోక్ (100 కిలోలు), నల్లతీగల వర్ష (57 కిలోలు), సింగారపు మహల్య (52 కిలోల విభాగంలో) ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వివరించారు. ఈమేరకు పాఠశాలలో వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

చేరాలుకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధకుడు ఐత చేరాలుకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఎఫెక్టివ్‌నెస్ ఆఫ్ కస్టమర్ సర్వీసెస్ ఇన్ కమర్షియల్ బ్యాంక్స్ – ఏ కంపారేటివ్ స్టడీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి చేరాలుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. ఆ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యవతి పర్యవేక్షణలో చేరాలు తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ జిల్లా అధ్యక్షుడిగా సునీల్‌కుమార్



విద్యారణ్యపురి: జాతీయ మానవహక్కుల కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా చంద్రగిరి సునీల్‌కుమార్‌ను నియమితులయ్యారు. ఈమేరకు ఆయనకు కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యుడిగా శ్రీకాంత్



కాజీపేట: దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా కాజీపేట పట్టణానికి చెందిన ఆకుల శ్రీకాంత్‌ను నియమిస్తూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినివైభవ్ ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ జిల్లా కమిటీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న శ్రీకాంత్‌కు స్టేషన్ కన్సల్టేటివ్ సభ్యుడిగా అవకాశం కల్పించడంపై కార్యకర్తలు హర్షం వ్యకం చేస్తున్నారు. ఈమేరకు బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

వేప చెట్టు నరికివేతపై ఫిర్యాదు

హన్మకొండ: హనుమకొండ చౌరస్తాలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న వందేళ్ల చరిత్ర గల వేప చెట్టును నరికివేసిన వారిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని వరంగల్ పౌర స్పందన వేదిక నల్లెల్ల రాజయ్య కన్వీనర్ డిమాండ్ చేశారు. ఈమేరకు అటవీశాఖ అధికారులకు గురువారం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

రాంగోపాల్ వర్మపై పరువు నష్టం దావా

నయీంనగర్: ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన శిరీష అలియాస్ బర్రెలక్కపై సినీ దర్శకుడు రాంగోపాల్‌వర్మ అనుచిత వ్యాఖ్యలు చేసి ఆమె వ్యక్తిగత పరువుకు భంగం కలిగేలా మాట్లాడారని అయాన్ ఫౌండేషన్ ఫౌండర్ అన్వర్, సోషల్ యాక్టివిస్ట్ బీ.రవికుమార్, లాయర్ రాజేష్‌కుమార్ తెలిపారు. ఈమేరకు రాంగోపాల్ వర్మపై పోలీస్ స్టేషన్‌లో పరువు నష్టం కేసు, కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈమేరకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు.

వర్సిటీలపై సమీక్ష చేయాలి



హన్మకొండ: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష చేయాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు కోరారు. ఈమేరకు సీఎం ఏనుముల రేవంత్‌రెడ్డికి రాసి మెయిల్ చేసిన లేఖను హనుమకొండ సుబేదారిలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 విశ్వ విద్యాలయాలున్నాయని, గత పాలకులు యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. వర్సిటీలు మళ్లీ గత వైభవం సంతరించుకునేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.



కరీమాబాద్: దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ చందన, ఆర్పీలు



కాశిబుగ్గ: బీఎస్‌రావు కాలనీలో కార్పొరేటర్ నరేంద్రకుమార్



జన్మభూమి జంక్షన్ మున్నూరు కాపు సంఘం భవనంలో..

ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం



దరఖాస్తు తీసుకుంటున్న కార్పొరేటర్ సర్తాజ్‌బేగం



22వ డివిజన్ ఇన్నర్ వీల్ ఫంక్షన్ హాల్‌లో..



దరఖాస్తులు స్వీకరిస్తున్న కార్పొరేటర్ ఎం.రాజు



మడికొండలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

కరీమాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఆరు గ్యారంటీల పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం గ్రామ, వార్డు, డివిజన్ సభలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా గ్రేటర్ పరిధిలోని 42వ డివిజన్ రంగశాయిపేట మహిళా స్వశక్తిభవన్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో కార్పొరేటర్ గుండు చందన, బల్దియా ఆర్ఐ లింగమూర్తి, బిల్ కలెక్టర్ సునీత, ఆర్పీలు కవిత, రమాదేవి, సురేఖ, రమాదేవి, భార్గవి, శ్రీకల, మహేశ్వరి, అనిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు. 40వ డివిజన్ ఉర్సు సీఆర్‌సి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, బిల్ కలెక్టర్ రాజ్‌కుమార్, మెప్మా ఆర్పీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. 43వ డివిజన్ మామునూరులో కార్పొరేటర్ ఈదురు అరుణతోపాటు అధికారులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో..

కాశిబుగ్గ: 20వ డివిజన్ బీఎస్.రావు కమ్యూనిటీ హాల్‌లో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 19వ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన సెంటర్‌లో దరఖాస్తు ఫారాలు ఇవ్వడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. 18వ డివిజన్ ప్రతాప్‌నగర్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో దరఖాస్తుల కోసం కాంగ్రెస్ నాయకులు, శానిటరీ జవాన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

అభయ హస్తం పేద ప్రజలకు వరం

ఖిలా వరంగల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం ఆరు గ్యారంటీ పథకాలు పేదలకు వరం లాంటివని కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, వేల్పుగొండ సువర్ణ, మాజీ కార్పొరేటర్లు శామంతుల ఉషశ్రీపద్మ, బాసాని శ్రీనివాస్ అన్నారు. అండర్ బ్రిడ్జి ప్రాంతం 33, 34, 37, 38, 39వ డివిజన్లలో కార్యక్రమం ప్రారంభమైంది.

22వ డివిజన్‌లో..

రామన్నపేట: 22వ డివిజన్ ఇన్నర్‌విల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి తెలిపారు.

పలు డివిజన్లలో..

కాజీపేట అర్బన్: 31వ డివిజన్ న్యూశాయంపేటలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించి దరఖాస్తులు స్వీకరించారు. 44వ డివిజన్ పరిధిలోని భట్టుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కార్పొరేటర్ జలగం అనిత, 45వ డిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు ప్రారంభించారు.

62వ డివిజన్‌లో..

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాల్‌లో ప్రజా పాలన దరఖాస్తులను కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ స్వీకరించారు. 63వ డివిజన్‌లో కార్పొరేటర్ విజయశ్రీ, 61వ డివిజన్‌లో ఎలకంటి రాములు, అధికారులు పాల్గొన్నారు.

దర్గాలో..

కాజీపేట రూరల్: కాజీపేట 48వ డివిజన్ దర్గా పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ సర్తాజ్‌బేగం గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అడిషనల్ కమిషనర్ రషీద్, మాజీ కార్పొరేటర్ అబుబక్కర్, తదితరులు పాల్గొన్నారు. 47వ డివిజన్ ఇంపీరియల్ కాలనీలో కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంకు నర్సింగరావు ప్రారంభించారు.



సోమిడిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న రవీందర్

46, 64వ డివిజన్లలో

మడికొండ: 46, 64వ డివిజన్‌లో మున్సిపల్ అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. 64వ డివిజన్‌లో 187 దరఖాస్తులు రాగా, 46వ డివిజన్ రాంపూర్‌లో 283 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్పొరేటర్లు మునిగాల సరోజన, రాధికరెడ్డి పాల్గొన్నారు.

కాజీపేట చౌరస్తా అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కాజీపేట రూరల్: దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉంటున్న కాజీపేట చౌరస్తా అభివృద్ధికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాజీపేట రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో కాజీపేట అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాజీపేట జంక్షన్ నుంచి రైల్వే యూనిట్లు, రైల్వే లింక్‌లను తరలించి నిర్వీర్యం చేస్తే ఊరుకునేది లేదని రైల్వే అధికారులను హెచ్చరించారు. తెలంగాణ విభజన చట్టం ప్రకారం కాజీపేటకు కోచ్‌ఫ్యాక్టరీ, ఏళ్ల నాటి కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కలిసి కట్టుగా ఉద్యమించి సాధించుకోవాలని సూచించారు. పార్టీ కార్పొరేటర్లు విజయశ్రీరజాలీ, జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రావుల సదానందం, చుంచు అశోక్, గుంటి కుమార్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ.అంకూస్, నాయకులు మీరస్వామి, రమాకాంత్‌రెడ్డి, మేకల ఉపేందర్, అరూరి సాంబయ్య, ఎంపీ.రాజు, సమత, బొల్లికొండ కోటేశ్వర్, రైల్వే సంఘ్ నాయకులు చింత మురళి, ఎస్.వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఆర్‌డీ పరేడ్‌కు ఎస్సార్ విద్యార్థి



హసన్‌పర్తి: దేశ రాజధాని ఢిల్లీలో జనవరి 26వ తేదీన జరగనున్న గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు హనుమకొండ హసన్‌పర్తి శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్‌సీసీ వలంటీర్ క్షత్రియ సృజన్ సింగ్ ఎంపికైనట్లు వీసీ దీపక్‌గార్గ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని వీసీతో పాటు, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ రాజేశ్వర్‌రావు, ఎన్‌సీసీ ట్రైనర్ హరిబాబు అభినందించారు.

హనుమకొండలో 4,149, వరంగల్‌లో 8,600

- ప్రజాపాలనలో తొలిరోజు వచ్చిన దరఖాస్తులు

సాక్షి, వరంగల్/హన్మకొండ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన' కార్యక్రమం మొదలైంది. ఆరు గ్యారెంటీల పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల్లో గురువారం మొదటి రోజు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. హనుమకొండ జిల్లాలోని 14 మండలాల్లో మొత్తం 43 ప్రజాపాలన సభలు ఏర్పాటు చేశారు. వాటిలో 35 గ్రామపంచాయతీలు, 8 మున్సిపల్ వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 9,103 కుటుంబాలు ఉన్నట్లు అధికారిక లెక్కలు. మొదటి రోజు 4,149 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. వరంగల్ జిల్లాలోని 13 మండలాలతోపాటు వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీలు, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 32 డివిజన్లలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన స్వీకరణ కేంద్రాలలో మొదటిరోజు గురువారం 8600 అభయహస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. జిల్లాలో మొత్తంగా 63 గ్రామపంచాయతీల పరిధిలో 32,396 కుటుంబాలు, తొమ్మిది మున్సిపల్ వార్డులు,డివిజన్‌లతో కలిపి 8,600 దరఖాస్తులు స్వీకరించారు.

శ్రీరాముడి పూజిత అక్షింతల అందజేత



అక్షింతలను దేవాలయానికి తీసుకెళ్తున్న భక్తులు

హన్మకొండ కల్చరల్: అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతల వితరణలో భాగంగా శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ చిన్నకోవెల దేవాలయం నుంచి మేళతాళాలు, మంగళ హారతులతో ఊరేగింపుగా గురువారం తీసుకువచ్చి దొప్ప నరసింహస్వామి దేవాలయానికి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో పింగిలి ప్రవీణ్‌కుమార్, చీకటి రాజు, అడ్లూరి మల్లికార్జున్, నాగపూరి రాజు, రావులకార్ సురేష్, వేణు, మచ్చ రాజు, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

పూజిత అక్షింతల కలశ స్వాగత ర్యాలీ

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి మడికొండలోని శివాలయం వరకు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ్‌లీలా పూజిత అక్షింతల కలశ స్వాగత ర్యాలీని మడికొండలో నిర్వహించారు. కార్యక్రమంలో పానగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, ఆవాల నరోత్తమ్‌రెడ్డి, తాటిరెడ్డి రవీందర్‌రెడ్డి, దొంతుల ప్రవీణ్, ఎలగొండ శివ, గడప శివకుమార్, నిఖిల్ రావు, వస్కుల మౌళి, దార ధనుంజయ్, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హన్మకొండ: హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలు గురువారం జరిగాయి. డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీ వరంగల్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: నగరంలోని రెండవ డివిజన్ గుండ్లసింగారంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు.

మడికొండలో..

మడికొండ: కాంగ్రెస్ కాజీపేట మండల అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్ల రాజుయాదవ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు.

కడిపికొండలో..

కాజీపేట అర్బన్: కాజీపేట మండలంలోని కడిపికొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు సట్ల సదానందం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

27వ డివిజన్‌లో..

వరంగల్ చౌరస్తా: వరంగల్ 27వ డివిజన్‌లోని ఎల్‌బీఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ ఆవిష్కరించారు.

కాజీపేటలో..

కాజీపేట: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజీపేట చౌరస్తాలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు జెండా ఎగురవేయగా, విష్ణురెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అడవయ్యను సన్మానించారు.

ఎంజీఎం సూపరింటెండెంట్ వైఖరిపై నిరసన



ఆందోళన చేస్తున్న జర్నలిస్టులు

ఎంజీఎం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుల ఫొటోలను ఎంజీఎం ఆస్పత్రిలో విధి నిర్వహణలో భాగంగా బుధవారం రాత్రి చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై జూనియర్ డాక్టర్ల దాడిని నిరసిస్తూ ఎంజీఎం జంక్షన్‌లో జర్నలిస్టులు గురువారం ఆందోళన చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మొండివైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ పాలనలో సెక్యూరిటీ గార్డులు, జూనియర్ డాక్టర్లు పలుమార్లు జర్నలిస్టులతో ఘర్షణకు దిగుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు పేర్కొన్నారు. జర్నలిస్టులు మట్లా దుర్గాప్రసాద్, పెరుమాండ్ల మధు, బండి రవి, రమేష్, శంకర్, రాంచందర్, పూర్ణచందర్, రాజు, వేణు, నితీష్, రవితేజ, మోహన్, రాజన్న, కోల జనార్దన్, శ్రీహరి, నాగరాజు, రాజేంద్రప్రసాద్, హరి, విజయ్, తాటిపెల్లి నరేష్ పాల్గొన్నారు.

మిమిక్రీ కళకే వన్నె తెచ్చిన 'నేరెళ్ల'

హన్మకొండ: మిమిక్రీ కళకే స్వర మాంత్రికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ వన్నె తీసుకొచ్చారని బీఆర్ఎస్ నాయకుడు చల్ల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. నేరెళ్ల వేణుమాధవ్ జయంతిని హనుమకొండలోని హనుమాన్‌నగర్ –1లో గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుతో పాటు వివిధ భాషల్లోనూ నేరెళ్ల మిమిక్రీ ప్రదర్శించారని వివరించారు. ఐక్యరాజ్య సమితిలో తన ప్రదర్శనలతో రాణించి ఓరుగల్లు ఖ్యాతిని విశ్వవ్యాపితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో మొట్ల మనోహర్, దూలం రాంబాబు, ఎండీ.రుకుమొద్దీన్, కుమార్ రెడ్డి, సిరిమల్లె ప్రవీణ్, రాజయ్య, చిర్ర శ్రవణ్, రాజ్‌కుమార్, వెంకటేష్, రాజేందర్, రవికిరణ్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కాలనీవాసులు

దామోదర్‌కు ఉత్తమ సాహితీసేవ పురస్కారం



పురస్కారం ప్రదానం చేస్తున్న అతిథులు

హన్మకొండ కల్చరల్: ఉత్తమ సాహితీసేవ పురస్కారాన్ని వరంగల్ తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీమంతుల దామోదర్ అందుకున్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇందిర, ప్రధాన కార్యదర్శి ఆలూరు విల్సన్, ముఖ్యఅతిథులుగా సినీనటుడు, నిర్మాత పసునూరి శ్రీనివాసులు, డాక్టర్ గౌతమ్‌రాజు పాల్గొని దామోదర్‌కు పురస్కార ప్రదానం చేశారు. ఈ సందర్భంగా దామోదర్‌కు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భట్టు రమేష్, జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ చూరేపల్లి రవికుమార్, డాక్టర్ బాసాని సురేష్, అబ్బు గోపాల్‌రెడ్డి, డాక్టర్ గంపా సతీష్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మాటకు కట్టుబడిన కాంగ్రెస్

హన్మకొండ: ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈక్రమంలోనే ఆరు గ్యారంటీల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ యాదవ్ అన్నారు. హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో ప్రజాపాలనలో ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, గృహజ్యోతి పథకాల అమలుతో పాటు, ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచుతామని ప్రభుత్వం చెప్పిందని గుర్తు చేశారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ పథకం రూ.10 లక్షలకు పెంచిందని, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని వివరించారు. పార్టీ బ్లాక్ అధ్యక్షుడు సంపత్ యాదవ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

నిరుపేదలకు చీరల పంపిణీ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెంబర్తి గ్రామంలో నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఆదరణ ట్రస్ట్ చైర్మన్ కనకం కిరణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన కార్యక్రమానికి బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చాతళ్ల వేణుగోపాల్, నాయకులు అనిల్, ఆనంద్, కోమల, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

హన్మకొండ కల్చరల్: హనుమకొండ ఏషియన్‌మాల్ దగ్గర ఉన్న శ్రీషిర్డి సాయిబాబా మందిరంలో 2024వ సంవత్సర ప్యాకెట్ క్యాలెండర్‌ను హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమలో ఆలయ చైర్మన్ హరగోపాల్, ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్, రమేష్, పూస సురేష్‌కుమార్, అర్చకులు కిశోర్‌శర్మ, మణిశర్మ, బార్ కౌన్సిల్ అధ్యక్షులు శ్యామ్‌సుందర్ రెడ్డి, తోల వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో లక్ష నామార్చనలు

కాజీపేట: ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకుని కాజీపేట 61వ డివిజన్ చైతన్యపురి కాలనీలోని గోదాదేవి, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహిళలు గురువారం లక్ష్మీనారాయణుల లక్ష సహస్ర నామార్చనలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు రఘురామాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారితో పాటు శ్రీనివాసుడికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపించారు. ఉత్సవాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పంజాల అశోక్ కుమార్‌గౌడ్, కెప్టెన్ వడ్డెపల్లి నరేందర్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శబరియాత్రకు అయ్యప్ప మాలధారులు

హన్మకొండ కల్చరల్: రెవెన్యూకాలనీకి చెందిన అయ్యప్ప దీక్షాపరులు గురువారం సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గురుస్వామి రాజుస్వామి ఆధ్వర్యంలో గురువారం విశేష పూజలు జరిపి ఇరుముడి తంతు, తదితర కార్యక్రమాలు నిర్వహించి శబరిమల యాత్రకు బయలుదేరారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

హన్మకొండ: అయ్యప్పస్వామి మాలధారులకు మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్ గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమకొండ గుడిబండల్‌లోని వేంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో ప్రదీప్, లక్కాకుల గోపి, కూచన సునీల్, తుల సతీష్, తుల రాజు, సుమన్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఖిలా వరంగల్: వరంగల్ రైల్వేగేట్ పెరకవాడలో మాజీ కార్పొరేటర్ దిడ్డి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ప్రత్యేక వేదికపై అయ్యప్ప, గణపతి, లక్ష్మీదేవి పటాలను ఉంచి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు నిర్వహించారు. ఎక్సైజ్ రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ దిడ్డి నరేందర్ హాజరై అయ్యప్ప స్వామి దర్శించుకుని మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జనార్దన్ గౌడ్ గురుస్వామికి సన్మానం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 36ఏళ్లుగా క్రమం తప్పకుండా దీక్ష స్వీకరిస్తూ అరుదైన ఘనత సాధించిన బుర్ర జనార్దన్ గౌడ్‌ను భక్తులు గురువారం సన్మానించారు. 1988లో మొట్టసారిగా గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టారు. అనతి కాలంలోనే అయ్యప్ప భక్తులతో కలిసి అతిపెద్ద దేవాలయ నిర్మాణానికి జనార్దన్ గౌడ్ శ్రీకారం చుట్టి పూర్తిచేశారు. కార్యక్రమంలో ఓర్సు యాకయ్య, పాక శ్రీనివాస్, దండిగం సదానందం, విజయ్ కుమార్, ఆవాల పురుషోత్తమ్ రెడ్డి, పిల్లల కుమారస్వామి, నటరాజ్, గౌని సాంబయ్య గౌడ్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అశోక్ సేవలు అభినందనీయం

కాజీపేట అర్బన్: జిల్లా ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్ అండ్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కానిస్టేబుల్ గద్ద అశోక్ సేవలు అభినందనీయమని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు ప్రశంసించారు. ఇటీవల మృతి చెందిన అశోక్ సంతాపసభ నర్సంపేటలోని మార్ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి రామకృష్ణ, రాజిరెడ్డి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

ఆటోడ్రైవర్ల డిమాండ్లు నెరవేర్చండి



మాట్లాడుతున్న రమేష్, అంకుషావలి

నయీంనగర్: ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చి వారిని ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆటో డ్రైవర్స్ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చిర్ర రమేష్, చైర్మన్ ఎండీ.అంకుషావలి కోరారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 50ఏళ్లు దాటిన ఆటో డ్రైవర్లకు రూ.5వేలు పింఛన్, సహజ మరణానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రతినెలా రూ.15వేలు జీవనభృతి, పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించాలని, ప్రతీ ఆటోకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సాంబయ్య, నరహరి, రవి, మల్లేష్, ప్రకాష్ పాల్గొన్నారు.